# ఆంధ్రరాష్ట్రం

(తెర లేవగానే నారాయణ విచారంతో కూర్చునివుంటాడు. పంతులు ప్రవేశిస్తాడు.)

నా: (విచారంతో) పంతులూ!

పం: ఏమిటి? అలా విచారంగా వున్నారే? ఎవరైనా పోయారా ఏమిటి?

నా: మీరు ఎప్పుడూ చావులే కోరతారేం?

పం: మొన్న మీ భార్యకు జ.. ...

నా: మావాడు ఆస్తి పంచివెయ్యమని ఖచ్చితంగా అడుగుతున్నాడు. ఎలాగండి పంచడం? చూస్తూ చూస్తూ చేతులారా ఎవరైనా నోటిదగ్గర కూడు పోగొట్టుకుంటారా?

పం: నీకు పోతే వాడి కేమయ్యా! వాడి ఆస్తి వాడు అడుగుతున్నాడు. అందులో తప్పేముంది?

లేది చెప్పాకర్రా! అందుకని వాణ్ణి అటు కోర్టుకి పోకుండా యిటు ఆస్తి పంచకుండా వుండే వుపాయం ఆలోచించాలి. ఏమంటావు?

పం! బాగానే వుంది. కాని అదెలా సాధ్యమవుతుంది?

నా: కొద్దిగా ఆలోచించు.

పం: ఆలోచించి రేపు చెప్తానులే.

నా: రేపటిదాకా ఎక్కడ టైముంది. యిప్పుడు వచ్చి పీకలమీద కూర్చుంటాడు. అంతా అయిన తర్వాత నిన్ను సంతోషపెడ్తాలే!

పం: నీ విషయంలో నాకటువంటి భయం లేదు.

నా: ఏం చేద్దామంటావు?

పం. మీవాడు వచ్చేటప్పటికి నేను వస్తాను. నేను చేస్తాగా.

## శ్రీ కాకరపర్తి రంగారావు

నా: తప్పూ లేదు గిప్పూ లేదూ వాడికి ఆస్తి పంచి నేనేం తినాలి?

పం: అందుకని ఎన్నాళ్లు అట్టే పెట్టుకుంటావు? ఎప్పటికైనా యిచ్చేసేదేగదా? యివ్వకపోతే వ్యాజ్యం వేసి అణా పైసలతో వసూలు చేస్తాడు.

నా: వాడు కోర్టుకి పోతే మనకి మిగి


### ఇంగ్లీషు విద్యాబోధిని

ఒకరి సహాయ మక్కరలేకయే ఆంగ్ల భాషను తేలికగ నేర్చుకొనుటకు వీలుగ వ్రాయబడినది. 30 దినములలో మంచి భాషాజ్ఞానమును నేర్వవచ్చును. వెల 1-0-0

### ఆధునిక కామశాస్త్రము

స్త్రీ పురుషులకు సంబంధించిన అనేక రహస్య విషయములు, పాశ్చాత్యుల పద్ధతులు మున్నగునవి విపులీకరింపబడినవి. వెల 2-0-0. పోష్టుఖర్చు వేరు.

**ఈశ్వరి & కో**

**పోస్టుబాక్సు 139 - మద్రాసు**


నా: మన యిద్దరం ఒకటని వాడికి తెలియకూడదు.

పం: అది నువ్వు చెప్పాలా! అది మనకి ఉగ్గుపాలతో పోసిన విద్య. వస్తా.

నా: తప్పకుండా వస్తావు గదూ!

పం: ఇందులో సందేహమా. సెలవు.

(వెళ్లిపోతాడు. సత్యం, రాము వస్తారు)

స: ఏం అన్నయ్యా? ఏం ఆలోచించావు?

నా: ఏం ఆలోచించమంటావు?

స: ఆలోచించే దేమిలేకపోతే వంటచేసి పంచేయి.

నా: యిన్నాళ్లనుంచి ఒకటిగా వుండి యిప్పుడు రెండు కుటుంబాల్ని విడతీయలేను.

స: యీ వేదాంతాల్లోనే యింతకాలం ఆపావు. యింకా ఆగుతే ఇంకా మూట కట్టుకుందామనుకున్నావ్ కాబోలు!

నా: రామ! రామ! నువ్వేనా మాట్లాడుతున్నది?

స: మా రామూ ఏం కాదు. నేనే! అన్ని సిద్ధం చేశావా?

నా: సర్వం సిద్ధం చేశాను. కాని పెద్ద వాణ్ణి కాబట్టి చెబుతున్నాను. యిన్నాళ్లుగా మనం కష్టసుఖాలను పంచుకున్నాం ఇకమీద కూడా.. ...

స: ఇంకా అవుసరం లేదు. నీ నక్కజిత్తులలో పడటానికి నేనేం కుక్కను గాను. యిన్నాళ్లూ అన్నవని నమ్మినందుకు ఇంత ద్రోహం చేస్తావని కలలో కూడా అనుకోలేదు.

నా: నేనా ద్రోహం చేసింది! చూశారా రామారావు గారూ?

రా: నేనేం చేస్తానండి. మీలో మీకు ఏముందో నాకేం తెలుస్తుంది?

నా: తెలియటానికేముంది? తమ్ముణ్ణి ఎవరైనా అన్యాయం చేస్తారా!

స: మీ యిద్దరమ్మాయిల పెళ్లికి యిద్దరి డబ్బులోదేగా ఖర్చు పెట్టింది?

నా: నిన్ను అడిగే చేశానుగా.

స: మిగతావో! వాళ్లకి పెట్టిన సారెలు నన్ను అడిగే పెట్టావా? మీ అత్తవారిచ్చిన యిల్లు నన్ను అడిగే బాగుచేయించావా? గట్టిగా అడిగితే సంపాదనంటావు? గట్టిగా తింటే ఒక్కడికి సరిపోదే!

నా: సత్యం! జాగ్రత్తగా మాట్లాడు.

స: ఎందుకూ అంతకోపం. చేసినతప్పు సర్దుకోలేకపోయాననా?

రా: అబ్బ ఎందుకురా యిప్పుడు పోట్లాట. అయిందేదో అయిపోయింది. ఇప్పుడు పోట్లాడుకుంటేమట్టుకి వస్తుందా? ముందు వచ్చిన పని కాని.

స: ఏం కానియ్యను. కడుపు రగిలిపోతుంటె. మావాడి పెళ్లికి డబ్బు కావాలంటె లేదంటు ఎలా వుంటుంది చెప్పు. వున్న డబ్బంతా ఖర్చయిందా? బ్యాంకు మింగేసిందా?

నా: యింటి ఖర్చుకు వాడాను.

స: ఎందుకు అవదు? కుచేల సంతానంలాగా మీ రందరూ సత్రవభోజనం చెయ్యడానికి మీ అల్లుళ్లు వుంటే ఖర్చు కాక ఏమవుతుంది?

రా: అసలు విషయం వదలిపెట్టి అయినదానికి కానిదానికి పోట్లాడటం మనలో పెద్ద జబ్బు అయిపోయిందిరా.

(పంతులు వస్తాడు.)

పం: ఏమిటోయ్ అన్నదమ్ములు పోట్లాడుకుంటున్నారు?

రా: అన్నదమ్ముల పోట్లాటకి ఆస్తి పాస్తులేగా కారణం.


**గనోక్వీన్**

**అన్ని సెగలకు గంటలలో గుణము**

**ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.**

పం : అదేమిటి తెల్లవారి లేస్తే యిద్దరూ ఒకటిగా వుండాలిగదా మీరే పోట్లాడు కుంటే చూసిన వాళ్లకి ఎలా వుంటుంది?

స : ఎలా వుంటే నాకేం? నాకు కావల్సింది నా ఆస్తి. అదే యిచ్చేస్తే పోట్లాడుకోవలసిన అవసరం లేదుగా.

పం : పెద్దవాడు ఏదో చూస్తున్నాడుగా.

పం : చూసింది చాలు. అన్నయ్యా పుస్తకాలు పట్రా. అయినా పైసా యివ్వాళ తేలిపోవాలి.

పం : అంత సులువుగా తేలిపోయేందుకు యిది కూరలబేరమా?

పం : ఇంకా ఎన్నాళ్ళని పాతి పెట్టడం?

(నారాయణ పుస్తకాలు తేవటానికి వెళ్తాడు)

పం : అబ్బ ఎంత మాటన్నావు! లక్ష రూపాయల ఆస్తిని కూరలబేరంతో జమ కట్టావు! మీ పెద్దవాళ్ళు డబ్బంటే అంత నిర్లక్ష్యంగా వుండేవారా? వాళ్ల మర్యాద వాళ్ల మంచి పేరు.

స : వాళ్ల మంచిచెడ్డలు చెప్పుకుని మనం బ్రతుకవలసి వచ్చింది. అయినా ఆనాడు మా తాతయ్య యింతవాడు అంటె ఇప్పుడు మనకేం వచ్చింది? ఇప్పుడు మన బ్రతుక్కి వాళ్ళని తలుచుకోవటం వాళ్ళ మర్యాదకి భంగం తెచ్చినవాళ్ళ మవుతామేమో?

(నారాయణ పుస్తకాలు తెస్తాడు. అందరూ పుస్తకాలు చూస్తూవుంటారు.)

పం : ఇది ఇంటి ప్లానేనా?

నా : అవును.

పం : గమత్తుగా వుందే. నుయ్యి అటు కాకుండా ఇటు కాకుండా మధ్యగా వుందే?

స : మధ్యగా వుంటే మట్టు తప్పించి గోడ కట్టుకుంటాం. అది నా భాగంలోకే వస్తుంది.

నా : ఎలా వస్తుంది?

రా : వదిలేస్తే సరి.

నా : అది నాకు రావలసిందే!

స నీకెలా వస్తుంది అది మా నాన్న కట్టించాడు. నాకు రావాలి. నుయ్యి లేకుండా నాకు యిల్లే వద్దు.

నా : ఏమైనా సరే నాకు రావాలి.

పం : వదులుకోనంటే ఎలా, మధ్యలో వుంది కాబట్టి ఎవరో వకరైనా వదులుకోవాలి.

రా : సత్యం నువ్వైనా వదులుకోరా. వెధవ నుయ్యికోసం యిల్లుని బలిచెయ్యటం అంత మంచివిషయం కాదు.

స : పంపూ లేకుండా, నుయ్యి లేకుండా యింట్లో ఎలా వుండమంటావు?

పం : నువ్వైనా వదులుకోవయ్యా నారాయణ.

నా : నేనా! నేను నుయ్యి వదులుకుంటె మళ్ళా నుయ్యి త్రవ్వించగలనూ! పోనీ అప్పో సొప్పో చేసి కట్టించానే అనుకో యిటువంటి తియ్యటినీరు వస్తుందో రాదో. నేను ఆరు నూరైనా, నూరు ఆరైనా వదులుకోను.

రా : ఇద్దరూ వదులుకోనంటె ఎలా తెగేది వ్యవహారం? పోని పంతులుగారూ దీని కేదైనా వుపాయం చెప్పండి!

పం : మధ్యవర్తిగా నేను చెప్పేది వింటారా?

రా : చెప్పండి! అనుకూలంగా వుంటే నచ్చచెప్పుదాం!

పం : ఏదో నారాయణ పెద్దవాడు. బీదవాడు కూడాను. వాడికే వదిలెయ్య కూడదా?

స : ప్రాణం పోతే వదలను.

పం : అదిగాకపోతే లాటరీ వేద్దాం. ఎవరికి వస్తే వారు తీసుకోండి.

నా : వద్దు వద్దూ! ఒకవేళ వాడికి వస్తే నేను వదులుకోవలసి వస్తుంది. నేను వదులుకోను.

పం : మరి ఎలాగయ్యా తేలేది?

రా : ఒరేయి సత్యం! వెధవ భావి కోసం ఆస్తినంతా వదలడం నాకేం నచ్చలేదురా.

స : పీకలో ప్రాణం వుండగా వదలను.

పం : ఎలాగయ్యా తెగేది? పోనీ నువ్వైనా వదులుకోవయ్యా నారాయణం.

నా : నేనా! పూడ్చినా వూరుకుంటా గాని వదులుకోను.

స : చూశావా! రామూ! వాడి కుళ్ళు. పూడ్చినా వూరుకుంటాడట గాని వదులుకోడట. ఎందుకు రాదో నేనూ చూస్తాను. ఇంక సెలవు. (వెళ్లిపోవును)

(సత్యం వెళ్లగానే పంతులూ, నారాయణ వెళ్లిపోతారు. గోపి వస్తాడు.)

రా : ఒరేయ్ గోపీ! ఎక్కడనుంచి? మీ నాన్న ఆస్తి పంచుకుంటున్నాడురా!

గో : ఆ!......

రా : అలా అంటావేం ఏం పట్టనట్టు. మీ నాన్న తర్వాత ఆస్తంతా నీకేగా!

గో : మా నాన్న చచ్చిపోయేదాక నేను బ్రతికి వుండొద్దూ. ఆ ఆస్తంతా నాకు రావటానికి. అది అప్పుడే ఎక్కడ తేలుతుంది?

రా : అంతా అయిపోయినట్టే ఆ నుయ్యి దగ్గరే కొద్దిగా పేచి!

గో : దానిదగ్గరే యిన్నాళ్లు నుంచి! అదే లేకండావుంటే నేను పుట్టకముందే తేలిపోయేది.

రా : ఏమిటి!

గో : మా ఆస్తిపంపకం, ఆంధ్రరాష్ట్రం ఒక్కసారే! కాలేజి టైమయింది. వస్తా. నమస్తే.

రా : సరే.

— తెర —

★


## బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)

### తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసనగల "మహా మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు బలమిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులురానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటి చూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రూ 2-8-0 3 సీసాలు రూ 6-0-0 సగము నెరసివుంటే, ఒకసీసా రూ 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రూ 7/- 3 సీసాలు రూ. 18/- ఇది పని చేయదని నిరూపించిన రూ. 500/-

INDRA LABORATORIES,
P. O. Raj Dhanwar (H. Bhag)

